# సుజాత!



(రచయిత్రి)

* రచన : శ్రీమతి ఆర్. వసంత *

'అమ్మా' అంటేనే ప్రతి ఒక్కరు పలుకుతారు. బాధలో అయినా కష్టంలో అయిన. సంతోషంగా వుంటేను. అమ్మ అనే రెండు అక్షరాలు అంటేచాలు తమ బాధనంతా దింపి మనసు తేలికగా వుండే విధముగా వుంటుంది.

శ్రీనివాసరావుకు ఒక కొడుకు, యిద్దరు కుమార్తెలు. పెద్ద కొడుకు పెండ్లి చేసుకొని. ముసలి తల్లి తండ్రులు అనే భావన లేకుండా తన భార్యను తిసుకొని, కావాలని వేరుగా వుండాలంటు, అత్తమామలు వూరు అయిన విశాఖ పట్నం మార్చుకొని వెళ్ళిపోయాడు.

శ్రీనివాసరావుకు 72 సం॥లు వయస్సు, భార్య శారదకు 60 సం॥లు కాని మాటలు సరిగా వినబడదు. పెద్ద కూతురు సుజాత, చిన్నకూతురు లక్ష్మి 10 వ తరగతి చదువుతుంది. ఎప్పుడూ చిన్నపిల్లల చేష్టలు. ఏ పని సరిగా చేయదు. అమ్మ చెప్పింది 1 గంట తర్వాత ఏడ్చుకుంటూ చేసే స్వభావం.

సుజాత ప్రపంచ జ్ఞానం తెలిసినది. అమ్మ నాన్నలు పెద్దవారైపోయారు. వారి ప్రక్కన్నే వుంటూ వారి మనసులు నొప్పించకుండా నడచుకపోవాలని వూహించే స్వభావము కలది. అందుకే సొంత వూరిలోనే ఒక అబ్బాయిని పెండ్లి చేసుకొని. అమ్మ నాన్నలకు దగ్గరలోనే వుంటూ. తన భర్త ఆపీసుకు వెళ్ళగానే. నాన్న దగ్గరకు వచ్చి. అమ్మ నాన్నలకు సహాయంచేస్తూ, సాయంత్రం దాకా వుండేది.

యధాప్రకారంగా 5 గం॥లు అవగానే తన యింటికి వెళ్ళి తన యింటి పనులు చూచుకొని. భర్త మనసు నొప్పించకుండా వుండసాగింది

ఆరోజు శుక్రవారం. సుజాత ఉదయాన్నే లేచి స్నానం చేసి, పూజా పునస్కారాలు చేసి. భర్తకు మధ్యాహ్న భోజనం కేరియర్‌లో అందించి. వారు ఆపీసుకు వెళ్ళగానే. ప్రక్క వీధిలో వున్న అమ్మ నాన్న యింటికి వెళ్ళింది.

ఇంటిలోనికి అడుగు పెట్టగానే అమ్మ లక్ష్మిమీద కోపంతో తిడుతూ వుంది 'ఛీ వెధవది. పుట్టకున్న బాగుండేది. ఒక మంచిరోజు అంటూ లేదు. ఇంటి పనులు చేయమంటే తనకు చెప్పింది కాదు అని నిర్లక్ష్యంగా వెళుతుంది పెద్దోడేమో పెళ్ళామే స్వర్గమంటు యీ ముసలి వాళ్ళను వదలి వెళ్ళిపోయాడు. అని బాధతో అంటూ వుండగా—

సుజాత అమ్మను శాంతింపజేయాలని వినయంగా 'అమ్మా! ఎందుకు అంతగా బాధపతావు. నేను వున్నానుగా! లక్ష్మి చిన్నపిల్ల దానికి యింటి పనులు అంతగా తెలియవు. కొన్ని రోజులు తర్వాతఅ దే నేర్చుకొంటుంది. నీవు ఏ పని చేయవద్దు. అలా కూర్చో అని శాంతపరచి. అన్ని పనులు అర గంటలో చేసింది.

సుజాత లక్ష్మిని జూచి 'చెల్లి నీవు 10 వ తరగతి చదువుచున్నావే అమ్మకు కోపం తెప్పించవచ్చా! నీవే కదా అమ్మా నాన్నను చూచుకోవాలి. ఇలా వుంటే ఎలాగ చెప్పు' అని అంటూ వుంటే అక్క మాటలకు ఎదురు

చెప్పలేకపోయింది లక్ష్మి.

పనులన్నింటిని పూర్తిచేసుకొని నాన్నకు హార్లిక్స్ కలిపి తీసుకొనివెళ్ళి అందించింది. హార్లిక్స్ యిస్తూ "నాన్న మీకు వొళ్లునొప్పి ఎలావుంది? డాక్టరు యిచ్చిన మాత్రలు టైం ప్రకారం రాత్రి వేసుకొన్నారా?" అని ప్రశ్నల వర్షం కురిపించసాగింది.

శ్రీనివాసరావుకు తన ముద్దుల తల్లిని చూడగానే కొంత మనసుకు శాంతి, ఆనందం కలిగింది. హార్లిక్స్ తీసుకొని "అమ్మా! ఇప్పుడు ఆరోగ్యం బాగుందమ్మా అయినా నీవు కనిపించావంటే నాకు రోగాలు అంటూ వస్తుందా చెప్పు, అని ఇచ్చిన హార్లిక్స్ మెల్లగా త్రాగసాగాడు.

"నాన్న మీరు ఎంతో కష్టపడి అన్నయ్యను నన్ను చెల్లిని కాపాడారు. మేము పెరిగి పెద్దవాళ్ళు అయ్యాము. కాని మీరు వయస్సువాళ్ళు అయినారు. మీ మనసు ఎరిగి నడచుకోవడం పిల్లల ధర్మం. ముఖ్యంగా యీ వయసులో మీకు ఏ బాధలు వుండకూడదు. చిన్న పిల్లలులాంటి మీ మనసు బాధపడితే, ఆశక్తి మీకు వుండదు' అని అన్నది.

గ్లాసు అందిస్తూ 'అమ్మా సుజాత! కనకదుర్గ అమ్మ వారి గుడికి వెళ్ళాలి. మీవారితో చెప్పావమ్మా!' అన్నాడు అందుకు సుజాత 'మావారితో చెప్పాను నాన్న! రాత్రి 8 గం॥లకు ఇంటికివస్తానని అందుకు వారు సరే అన్నారు అని నాన్నగారికి కావలసినది సమకూర్చింది.

ఆ రోజు సాయంకాలం 6-30 గంటలకు నాన్న చేతులుపట్టుకొని. మెల్లగా న పించుకుంటూ వెళ్ళింది. అమ్మ లక్ష్మి ముందుగా వెళ్ళిపోయారు. కాని నాన్న బాధతో నడవలేకపోతారో అవి 10 మెట్లు నడవగా, విశ్రాంతి తీసుకొంటూ చేతులుపట్టుకొని, నాన్నకు బాధ కలుగకుండా, అమ్మవారి దగ్గరకు తీసుకొని వెళ్ళింది సుజాత.

తల్లి తండ్రి, లక్ష్మి, సుజాత అమ్మవారి దర్శనం ఆనందంగా చేసుకొన్నారు. సుజాత అమ్మవారికి నమస్కరిస్తూ 'అమ్మా కనకదుర్గమ్మ తల్లీ! నా అమ్మ నాన్నను చల్లగా చూడమ్మా! వారికి ఏ కష్టము రాకుండా వుండే విధంగా అనుగ్రహించు'. అని కండ్లుమూసుకొని మనసు లోనే ప్రార్థించసాగింది.

"కథాంజలి" జన్మదిన సంచికకు మా శుభాకాంక్షలు:



Estd 1957 Phone: 2373

ఎల్లప్పుడూ...

మా ప్రసిద్ధిచెందిన

* జంకాళాలు, * బెడ్‌షీట్లనే

ఉపయోగించండి

ఆంధ్రప్రదేశంలో, మా ప్రతినిధిగా చేయుటకు సమర్థులైనవారి నుండి

దరకాస్తు కోరబడుచున్నాము.

: తయారించువారు :

**Rainbow Industrials**

P. B. No. 261 :: BHAVANI-638 302.

ఆ రోజు రాత్రి శ్రీనివాసరావుకు నిద్రపట్టలేదు. ఎప్పుడు తన చిన్నారి తల్లి సుజాత కండ్లకు కనిపించ సాగింది.

...ఒకనాడు చిన్ననాటి సుజాతను జూచి శ్రీనివాస రావు తన భార్యతో "ఆడపిల్లలు వయసువచ్చేవరకు మన వాళ్ళు తర్వాత పరాయివాళ్ళు. పెండ్లిచేసుకొని వారి భర్తలతో వెళ్ళిపోతారేగాని, జీవితాంతం మనతోవుంటారా" అని చెప్పాడు.

అందుకు సుజాత "ఎందుకు నాన్న మీకు సేవలు చేయం. లక్ష్మిలాగా నేను వుంటానని అనుకొంటు న్నారా? నేను పెద్దదాన్ని అయితేను, విజయవాడలోనే వుంటూ యిక్కడి అతన్ని పెండ్లిచేసుకొని, మీ దగ్గరనే వుంటూ మీకు కష్టంలేకుండా చూచుకొంటాను", అని ఏడ్చుకొంటూ నాన్న ఒడిలో తలవుంచి బాధపడ్డది.


ఆ సమయంలో శ్రీనివాసరావుకు ఏమి చెప్పాలో తె యక పోయింది. తన కండ్లనుండి రెండు కన్నీటిచుక్కలు సుజాత తలమీద వ్రాలింది. ఆ చిన్నారి మనసును బాధపెట్టానని, కుమిలిపోయి, ఆప్యాయంగా సముదా యించాడు.

... ఇంతలో తన భార్య శారద లేచి 'ఏమిటండి రాత్రి 1-30 గం లు కావస్తుంది. మీరు నిద్రపోలేదా? మేల్కొని ఏమిటి ఆలోచిస్తున్నారు?' అన్నది.

శ్రీనివాసరావు తనకు తెలియకుండా వచ్చిన కన్నీళ్లు తుడుచుకొంటూ 'శారద, మనకు ముగ్గురు పిల్లలు పుట్టారు. కొరివి పెట్టడానికి కొడుకు అంటారు. కాని వాడు మనల్ని కాదని పెండ్లి అయిన వెంటనే అత్తవారిల్లే స్వర్గం అంటూ పెళ్ళాంతోబాటు వెళ్ళిపోయాడు.

పెద్దమ్మాయి సుజాత నా తల్లియే అని చెప్పాం చిన్నప్పుడు ఊహతెలియని రోజులో ఏదో చెప్పిందని యీ వయసులో మనకు సేవలుచేస్తూ, ఏ కొఱతరాకుండా చూస్తూవుంది. ఎక్కడ పెండ్లిచేసుకొని వెళ్ళిపోతామో అని యిక్కడివాడినే పెండ్లిచేసుకొని మనదగ్గరనే వుంటూ, మనకు కొడుకులేని లోటును తీరుస్తూవుంది.

ఇలాంటి చల్లని మనసుగల నా చిన్నారి తల్లికి ఏమిచేస్తే




ఋణం తీరదు. అందువలన యీ రోజు అమ్మ గుడిలో అమ్మవారిని చూచి "అమ్మా కనకదుర్గ తల్లీ! చిట్టితల్లి చేసే సహాయం, సేవలు, ఏనాటికి మరువలే నాకు నా భార్యకు మరుజన్మ అంటూవుంటే నా సుజాత కడుపున మమ్ముల్ని జన్మించే విధంగా ( గ్రహించు, యీవిధంగా పుట్టి మా తల్లికి సేవలుచేసుకొ తరిస్తాము" అని ప్రార్థించాను, అని చెప్పాడు.

శారదకు, కండ్లలో నీళ్ళు తిరిగింది. కొంతసే తర్వాత "అవునండి సుజాతగాని లేకుంటే మనం : పోయేవాళ్లమో ......" పడుకోండి ఎక్కువ సే మేల్కొంటే మీ ఆరోగ్యం బాగుండదు. అని తన భ నిద్రపోనించింది.

శ్రీ రాఘవాచారిగారికి నమస్కారములు!

పత్రికా సంపాదకీయం ఒక తపస్సులాంటిది. తపస్సు కొందరికే అనుగ్రహం కలుగుతుంది. 'కథాం పత్రిక 51 వ జన్మదిన సంచికగా వెలువడుతూవుండ మీ యొక్క అకుంఠితదీక్ష, నిర్విరామకృషిని ఎంతగా మాలాంటి రచయితలు మెచ్చుకోవాలి.

మీకు భగవంతుడు నిండు నూరేండ్లు ప్రసాదించ 'కథాంజలి' 75వ జన్మదిన సంచిక వేడుకలు జరుపుకోవ భగవంతుని ప్రార్థిస్తున్నాను.

విద్వాన్ రామానుజం
R. వసంత (రచయిత